సాక్షి
గ్రేటర్ వరంగల్
(హనుమకొండ - వరంగల్)
గురువారం । 23 । మే । 2024



పైస ముడితేనే పని!
రైతులు, వినియోగదారులను ముప్పు తిప్పలు పెడుతున్న ఓ లైన్‌మెన్‌పై టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీకి ఫిర్యాదు చేశారు.
- 8లో▸



పలు రైళ్లు రద్దు
కాజీపేట, వరంగల్ రైల్వే స్టేషన్ల మీదుగా ప్రయాణించే పలు రైళ్లను ఈ నెల 27 నుంచి జూన్ 30వ తేదీ వరకు రద్దు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.
- 8లో▸

గరిష్ఠం/కనిష్ఠం
$41^0/29^0$

వాతావరణం
జిల్లాలో ఉదయం నుంచి ఎండ ఉంటుంది. మధ్యాహ్నం ఉక్కపోతతోపాటు వేడి ఉంటుంది. రాత్రి వేళ ఆహ్లాదకరంగా ఉంటుంది.

న్యూస్‌రీల్

కేయూ ఇన్‌చార్జ్ వీసీ బాధ్యతల స్వీకరణ
కేయూ క్యాంపస్: కేయూ ఇన్‌చార్జ్ వీసీగా వాకాటి కరుణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు వీసీగా బాధ్యతలు నిర్వర్తించిన తాటికొండ రమేశ్ నుంచి హైదరాబాద్‌లో ఇన్‌చార్జ్ వీసీగా ఆమె బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌కు రమేశ్‌తోపాటు కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు పెండ్లి అశోక్‌బాబు, డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్ వెళ్లారు. రమేశ్ నుంచి బాధ్యతల స్వీకరణ అనంతరం వాకాటి కరుణ కొంతసేపు కేయూ రిజిస్ట్రార్‌తో ప్రత్యేకంగా మాట్లాడినట్లు సమాచారం. ప్రస్తుతం కరుణ మహిళా శిశు, దివ్యాంగుల, సీనియర్ సిటిజన్ శాఖ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయా విధుల్లో బిజీగా ఉండే కరుణ యూనివర్సిటీకి రాకపోవచ్చని భావిస్తున్నారు.

నిట్‌తో టీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ ఒప్పందం


కాజీపేట అర్బన్: నిట్ వరంగల్‌తో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ బుధవారం పరస్పరం ఒప్పందం కుదుర్చుకున్నాయి. నిట్ వరంగల్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుదీ, టీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ జి.నిరూప ఎంఓయూ పత్రాలు అందజేసుకుని మాట్లాడారు. నిట్, సోషల్ వెల్ఫేర్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్, ప్రాజెక్టుల ద్వారా శిక్షణ, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్‌కు ఎంఓయూ తోడ్పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో నిట్ ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఎన్వీ.ఉమామహేశ్, ప్రొఫెసర్ కిషోర్‌కుమార్, సోషల్ వెల్ఫేర్ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రీయ బాల పురస్కార్‌కు దరఖాస్తుల ఆహ్వానం
కాజీపేట అర్బన్: ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ జాతీయ అవార్డుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బుధవారం హనుమకొండ జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఇన్‌చార్జ్ అధికారి మధురిమ ఒక ప్రకటనలో తెలిపారు. 18 ఏళ్ల లోపు బాలబాలికలు ఆవిష్కరణ, సృజనాత్మకత, సామాజిక సేవ, పర్యావరణ పరిరక్షణ, స్పోర్ట్స్, కళలు, సంస్కృతి, సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాల్లో ప్రతిభ కనబర్చే బాలబాలికలు రాష్ట్రీయ బాలపురస్కార్‌కు జూలై 31లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో awards.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రేపట్నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు
విద్యారణ్యపురి: ఇంటర్మీడియట్ ఫస్టియర్, సెకండియర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 24 నుంచి జూన్ 3 నిర్వహించనున్నారు. ఈమేరకు హనుమకొండ జిల్లాలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఇంటర్ విద్య డీఐఈఓ గోపాల్ బుధవారం తెలిపారు. ఇంటర్ ఫస్టియర్‌లో జనరల్, ఒకేషనల్ కలిపి 13,014 మంది విద్యార్థులు, ఇంటర్ సెకండియర్‌లో జనరల్, ఒకేషనల్ కలిపి 5,103 మంది మొత్తంగా 18,141 మంది పరీక్షలు రాయబో తున్నారు. జిల్లాలో 24 పరీక్ష కేంద్రాలు ఏర్పా టు చేశారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ల బృందాలు, మరో రెండు సిట్టింగ్ స్క్వాడ్ల బృందాలను నియమించినట్లు డీఐఈఓ గోపాల్ తెలిపారు.

రేపు పాలిటెక్నిక్ ఎంట్రెన్స్
రామన్నపేట: మూడేళ్ల ఇంజనీరింగ్, నాన్-ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులతో పాటు, వ్యవసాయ డిప్లొమా, వెటర్నరీ డిప్లొమా ప్రవేశాలకు జరిగే పాలిసెట్-2024ను ఈనెల 24న నిర్వహించనున్నట్లు వరంగల్ జిల్లా కో-ఆర్డినేటర్, ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ బైరి ప్రభాకర్ తెలిపారు. పరీక్షకు నగరంలోని 12 కేంద్రాల్లో 5,624 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్ష 11 గంటలకు ప్రారంభమవుతుందని, నిమిషం నిబంధన అమలులో ఉందని, నిర్దేశించిన సమయాని కంటే ముందే కేంద్రానికి చేరుకోవాలని ఆయన సూచించారు.

భాగ్యరెడ్డి జయంతి


హన్మకొండ అర్బన్: ప్రముఖ సంఘ సంస్కర్త, ఆది ఆంధ్రసభ వ్యవస్థాపకులు భాగ్యరెడ్డి వర్మ జయంతిని హనుమకొండ కలెక్టరేట్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ వైవీ గణేశ్, సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి నిర్మల, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఇక మాటల్లేవ్.. చర్యలే!

జీడబ్ల్యూఎంసీ ప్రక్షాళన దిశగా కమిషనర్
- ఇంజనీరింగ్ విభాగంపై స్పెషల్ ఫోకస్
- అభివృద్ధి పనులు, బిల్లుల చెల్లింపుపై దృష్టి
- అక్రమాలకు పాల్పడుతున్న వారికి నోటీసులు



వరంగల్ అర్బన్: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే దూకుడు పెంచారు. క్షేత్రస్థాయిలో తనిఖీలతో హడలెత్తిస్తున్నారు. ఈ ఏడాది మార్చి 14న కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆమె కొద్ది రోజులపాటు క్షుణ్ణంగా అన్ని విభాగాల పని తీరును అధ్యయనం చేశారు. తదుపరి క్షేత్రస్థాయి బాట పట్టారు. అభివృద్ధి పనులు, బిల్లుల చెల్లింపులు, నూతన భవన నిర్మాణాల అనుమతి ధ్రువీకరణ పత్రాలు, మార్టిగేజ్ విడుదల తదితర అంశాలపై సీరియస్‌గా దృష్టి సారించారు. ఉదయం డివిజన్లలో పర్యటిస్తున్నారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలపై ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించేందుకు సంబంధిత అధికారుల నుంచి వివరణ కోరుతున్నారు. ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. గతంలో క్షేత్రస్థాయికి వెళ్లినప్పుడు తనిఖీలతో సరిపెట్టారు. ఇక మాటలు లేవు.. చర్యలకే దిగుతున్నారు.

అవినీతి, అక్రమాలపై ఫోకస్
అవినీతి, అక్రమాలకు ఇంజనీరింగ్ విభాగం కేరాఫ్ మారింది. కమీషన్లు, పర్సంటేజీల కోసం ఉద్యోగులు, అధికారులు ఎంతకైనా బరితెగిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. గతంలో ఉన్నతాధికారి బదిలీ జరిగి మూడు నెలలు గడిచినా.. ఆయన పేరిట పాత తేదీల్లో 200 ఎంబీలపై సంతకాలు చేయించడం బల్దియాలో కలకలం రేపుతోంది. గతంలో చేసిన పనులకు ప్రస్తుత కమిషనర్ అశ్విని తానాజీ వాకడే సంతకాలు పెట్టేందుకు ససేమిరా అనడంతోపాటు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసిన తర్వాత సంతకాల నిబంధన పెట్టారు. దీంతో ఇంజనీర్లు, సిబ్బంది అడ్డదారిలో బదిలీ ఉన్నతాధికారితో ఎంబీలపై సంతకాలు చేయించింది వాస్తవమేనని కమిషనర్ తనిఖీల్లో బట్టబయలైంది. బల్దియా ప్రధాన కార్యాలయ ఇంజనీరింగ్ విభాగం ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్, నక్కలగుట్ట, కాశిబుగ్గ, కాజీపేటకు చెందిన డీబీ, ఏబీ సెక్షన్లకు చెందిన ఇద్దరు ఉద్యోగులకు కమిషనర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పాత తేదీల్లో ఎంబీలపై సంతకాలు చేసిన వ్యవహారానికి కమిషనర్ బ్రేక్‌లు వేశారు. కాంట్రాక్టర్ల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూళ్లు చేసి అక్రమాలకు తెరలేపారు. పాత తేదీల్లో పట్టుకొచ్చిన ఎంబీల వివరాలను సేకరించాలని సూచించారు. అభివృద్ధి పనులను పర్యవేక్షించిన అధికారి ఎవరు, రికార్డుల్లో ఎవరు సంతకాలు చేశారో నివేదిక రూపంలో ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించారు. ఇదే సమయంలో పనులకు సంబంధించిన చెల్లింపు కోసం సిద్ధమైన చెక్కులను ఎక్కడికక్కడ నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారు. బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయించేందుకు కసరత్తు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

ఇతర విభాగాలపై..
తాగునీటి పైపులైన్ల లీకేజీలను అరికట్టడంలో లోపాలు, అభివృద్ధి పనుల నాణ్యతా ప్రమాణాలపై కమిషనర్ సీరియస్‌గా స్పందిస్తున్నారు. దీంతో ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది హైరానా పడుతున్నారు. టౌన్‌ప్లానింగ్ విభాగంలో అనుమతి లేని భవనాలు, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలు, అధికారులు, ఉద్యోగుల అవినీతిపై దృష్టిసారించారు. పన్నుల విభాగంలో ఇంటి నంబర్లు లేని నిర్మాణాలు, అదనపు కట్టడాలపై ఆరా తీస్తున్నారు. నివాస భవనాలుగా అనుమతులు తీసుకొని వాణిజ్యానికి వినియోగిస్తున్న భవనాల వివరాలను తెలుసుకుంటున్నారు. ఈ-ఆఫీస్, విభాగాల వారీగా సమీక్షలు, సమయపాలన, క్రమశిక్షణ తదితర అంశాలపై దృష్టి సారించారు. ఈలోగా లోక్‌సభ ఎన్నికల కోడ్ రావడంతో పరిపాలనలో కొంత స్తబ్దత నెలకొంది. ఎన్నికల కోడ్ ముగియగానే పాలనను పరుగులు పెట్టించాలని భావిస్తున్నట్లు సమాచారం. ఏదేమైనా కమిషనర్ నిర్ణయాలతో అధికారులు, ఉద్యోగుల్లో దడ మొదలైంది.



కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయండి

కాశీబుగ్గ సెంటర్/వరంగల్: లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రిటర్నింగ్ అధికారి, వరంగల్ కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం జరిగిన సమీక్షలో అదనపు కలెక్టర్ రాధికాగుప్తాతో కలిసి సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వరంగల్ ఎస్సీ పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌యార్డులో జరుగుతుందని తెలిపారు. కౌంటింగ్ దృష్ట్యా పూర్తి స్థాయిలో బారికేడ్లు ఏర్పాటు చేయాలని, మీడియా సెంటర్‌కు ప్రత్యేక హాల్ ఏర్పాటు చేయాలన్నారు. గుర్తింపు కార్డులు కలిగిన వ్యక్తులను మాత్రమే అనుమతించాలని, కౌంటింగ్ ప్రక్రియ ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి నిర్వహించాలన్నారు. తొలుత పోస్టల్ బ్యాలెట్ లెక్కిస్తామని, కౌంటింగ్ సెంటర్లో ప్రతీ అసెంబ్లీ సెగ్మెంట్‌కు టేబుల్స్ ఏర్పాటు చేసి కౌంటింగ్ చేపట్టనున్నట్లు తెలిపారు.

కౌంటింగ్ ఏర్పాట్ల పరిశీలన
ఏనుమాముల మార్కెట్ యార్డులో నిర్వహించనున్న వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధి ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్‌తో కలిసి క్షేత్రస్థాయిలో బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె స్ట్రాంగ్ రూమ్ వద్ద నిర్వహించే విధులపై, కౌంటింగ్ ఏర్పాట్లపై చర్చించారు. అనంతరం విజిటర్స్ రిజిస్టర్‌లో ఆమె సంతకం చేశారు. కార్యక్రమంలో డీపీఆర్‌ఓ ఆయుబ్ అలీ, భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామ్‌కుమార్‌రెడ్డి, పర్యవేక్షకులు విశ్వనారాయణ, చంద్రశేఖర్, ఆర్‌అండ్‌బీ ఏఈ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


అధికారులకు సూచనలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి ప్రావీణ్య

ఎమ్మెల్సీ ఉపఎన్నికకు ఏర్పాట్లు
జిల్లాలో ఈనెల 27న జరగనున్న వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, వరంగల్ కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ హైదరాబాద్ నుంచి ఉప ఎన్నిక నిర్వహణ ఏర్పాట్లపై ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసమావేశంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీసీపీ రవీందర్, ట్రెయినీ ఐపీఎస్ శుభం, కలెక్టరేట్ ఏఓ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో రాష్ట్ర వైద్య మండలి తనిఖీలు


ఓ క్లినిక్‌లో తనిఖీ చేస్తున్న టాస్క్‌ఫోర్స్ బృందం

ఎంజీఎం/కాజీపేట: వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంతాల్లో మంగళవారం రాష్ట్ర వైద్య మండలి సభ్యులు డాక్టర్ శేషుమాధవ్, అశోక్‌రెడ్డి, ఎం.సుదీప్, అన్వర్‌మియా, నరేశ్‌కుమార్ నకిలీ వైద్యుల క్లినిక్‌లపై తనిఖీ చేపట్టారు. వరంగల్ ఫోర్ట్ రోడ్డులో రమేశ్, కొత్తవాడలో కుమార్, కడిపికొండలో వేణు, శ్రీనివాస్, అశోక్‌కుమార్, కాజీపేట వాటర్ ట్యాంక్ వద్ద కుమారస్వామి ఆర్‌ఎంపీ, పీఎంపీ పేరుతో అర్హతకు మించి వైద్యం చేస్తూ.. పేదల ప్రాణాలతో చెలగాటమాడుతున్నట్లు తెలిపారు. భీమారంలో కృష్ణప్రసాద్ అనే వ్యక్తి సిరి క్లినిక్ పేరుతో విచ్చలవిడిగా పెయిన్ కిల్లర్స్, హై డోస్ యాంటీ బయాటిక్స్, స్టెరాయిడ్స్ ఇస్తున్నట్లు గుర్తించారు. అదేవిధంగా కాజీపేట, కడిపికొండ ప్రాంతాల్లో ఇష్టారీతిన వైద్యం చేస్తున్న ఆర్‌ఎంపీలపై జిల్లా అధికారులతో పాటు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు డాక్టర్ శేషు మాధవ్ తెలిపారు.

ఎంజీఎం ఘటనపై సీఎం ఆగ్రహం

ఎమ్మెల్యే నాయినితో మాట్లాడిన రేవంత్‌రెడ్డి
- సీఎంఓ ఆదేశాలతో ఎంజీఎంను సందర్శించిన కలెక్టర్
- అధికారుల నిర్లక్ష్యంపై మండిపాటు
- ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్‌తో మాట్లాడిన హెల్త్ సెక్రటరీ
- విద్యుత్ అంతరాయంపై మంత్రి రాజనర్సింహా సమీక్ష

ఎంజీఎం: 'కావాలనే కొంత మంది విద్యుత్ సరఫరాకు ఆటంకం కలిగిస్తున్నారు. విద్యుత్ వాడకానికి తగ్గట్లుగా ఉత్పత్తి జరుగుతోంది. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా విద్యుత్ సరఫరా నిలిపేసినా.. సరైన సమయంలో స్పందించకపోయినా చర్యలు తప్పవు' అని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించినప్పటికీ ఎంజీఎం ఆస్పత్రిలో మంగళవారం రాత్రి మూడు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈఘటనపై తిరుపతిలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎంజీఎంలో ఎందుకు విద్యుత్ నిలిచిపోయింది? 1,500 పడకల ఆస్పత్రిలో జనరేటర్ సౌకర్యాలు ఎందుకు అందుబాటులో లేవు తదితర అంశాలపై సీఎంఓ కూడా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈఘటనపై పూర్తివివరణ ఇవ్వాలని హెల్త్ సెక్రటరీ ఆదేశించారు. ఎంజీఎం సూపరింటెండెంట్ చంద్రశేఖర్ విదేశీ పర్యటనలో ఉండడంతో ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ రాంకుమార్‌రెడ్డి వారికి వివరణ ఇచ్చారు.


ఎంజీఎంను సందర్శిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

సూపర్‌స్పెషాలిటీ బ్లాక్‌కు నిలిచిన విద్యుత్
సీఎంఓ ఆదేశాలతో వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య బుధవారం సాయంత్రం ఎంజీఎం ఆస్పత్రిని సందర్శించారు. ఆస్పత్రిలో ఎన్ని జనరేటర్లు ఉన్నాయి. ఎన్ని అందుబాటులో ఉన్నాయి? అనే విషయాన్ని పరిపాలనాధికారులు, ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో విద్యుత్ అంతరాయం ఏర్పడిన సమయంలో సూపర్‌స్పెషాలిటీ బ్లాక్‌కు పూర్తి స్థాయిలో నిలిచినట్లు ఎలక్ట్రిక్ సిబ్బంది కలెక్టర్‌కు వివరించారు. ఈ బ్లాక్‌కు విద్యుత్ అందించే జనరేటర్ బ్యాటరీ చెడిపోయి నెలలు గడిచినా మరమ్మతులు చేయించకపోవడం వల్ల విద్యుత్ అందలేదని వివరించారు. జనరేటర్ మరమ్మతుకు రూ.3 లక్షలు ఖర్చవుతుందని చెప్పగానే.. వెంటనే మరమ్మతులు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

విదేశాల్లో సూపరింటెండెంట్..
విద్యుత్ అంతరాయం ఘటనపై ప్రజాప్రతినిధులతో పాటు రాష్ట్ర ఉన్నతాధికారులు సూపరింటెండెంట్‌కు ఫోన్ చేశారు. ఆ సమయంలో ఆయన అధికారిక ఫోన్ సీసీ వద్దనే ఉండడంతో వారంతా విస్మయం చెందారు. కొద్దిరోజులుగా తనవద్దే ఉంటున్నట్లు తెలిపినట్లు సమాచారం. కాగా.. ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ రాంకుమార్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి విద్యుత్ ఘటనపై వివరాలు తెలుసుకున్నారు.


ఆస్పత్రిలో పనిచేయని జనరేటర్ ఇదే..

వారంలో నివేదిక అందించాలి: మంత్రి రాజనర్సింహ
ఎంజీఎం ఆస్పత్రిలో మంగళవారం విద్యుత్ సరఫరాలో జరిగిన అంతరాయంపై మంత్రి రాజనర్సింహ సమీక్ష నిర్వహించినట్లు ఆస్పత్రి పరిపాలనాధికారులు తెలిపారు. మంగళవారం సాయంత్రం 6.15 నిమిషాలకు ప్రధాన హెచ్‌టీ వైర్లకు బ్రేకర్లలో ఏర్పడ్డ సాంకేతిక లోపంతో విద్యుత్ సరఫరా నిలిచినట్లు తెలిపారు. ఆ సమయంలో డయాలసిస్ యూనిట్‌కు తప్ప అన్ని అత్యవసర వార్డులకు జనరేటర్ ద్వారా విద్యుత్ సౌకర్యం అందించినట్లు మంత్రికి వివరించారు. ఉదయం 11 గంటల సమయంలో మంత్రితో పాటు హెల్త్ సెక్రటరీ డీఎంఈ ఈఘటనపై సమీక్షించినట్లు ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ రాంకుమార్‌రెడ్డి తెలిపారు. వారం రోజుల్లోగా విద్యుత్ సరఫరా పూర్తి వివరాలు సేకరించి నివేదిక అందించాలని మంత్రి ఆదేశించారు.

సూపరింటెండెంట్‌కు షోకాజ్ నోటీస్
సూపర్‌స్పెషాలిటీ బ్లాక్‌కు విద్యుత్ సరఫరా చేసే జనరేటర్ పనిచేయకపోవడంపై సంజాయిషీ కోరుతూ సూపరింటెండెంట్‌కు కలెక్టర్ ప్రావీణ్య షోకాజ్ నోటీసు ఇచ్చారు. కలెక్టర్ వెంట ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ రాంకుమార్, విద్యుత్ ఎస్‌ఈ మధుసూదన్‌రావు, డీఈ మల్లికార్జున్, ఏఈ ఉన్నారు.


వరంగల్ తూర్పు సమావేశంలో మాట్లాడుతున్న కేటీఆర్, పక్కన ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి


అధికార స్వరాలు కాదు..
ధిక్కార స్వరాలు కావాలి

విద్యావంతుల్లారా.. ఆలోచించండి
- కరెంటు కోతలకు ఎంజీఎం ఘటనే ఉదాహరణ
- జిల్లాలోని కంపెనీలు ఒక్కొక్కటి తరలిపోతున్నాయి..
- మల్లన్న గెలిస్తే చట్టసభలు బూతు మాటలకు వేదిక
- విద్యావంతుడైన ఓరుగల్లు బిడ్డ రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి
- పట్టభద్రుల సమావేశాల్లో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్

నర్సంపేట/ఖిలా వరంగల్/హన్మకొండ: దశాబ్ది కాలంగా పేదలకు పెద్ద దిక్కుగా నిల్చిన ఎంజీఎం ఆస్పత్రిలో మంగళవారం సాయంత్రం 4.30 నుంచి రాత్రి 9గంటల వరకు కరెంట్ లేదు.. ఐదు గంటలు కరెంట్ లేకుంటే రోగుల పరిస్థితి ఏంటీ.. ఈ ఘటనే కరెంటు కోతలకు ఉదాహరణ.. విద్యావంతులారా మీరే ఆలోచించాలి' అని బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. 'ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చని రేవంత్‌రెడ్డి పచ్చి మోసగాడు.. ఇంకా ఎన్నిరోజులు మోసపోదాం.. విద్యావంతులు మేల్కొనాలి.. పట్టభద్రుల సమస్యలు, ప్రజా సమస్యలపై అడిగేటోడు, కడిగేటోడు, నిలదీసేవాడు కావాలి కానీ బాకా ఊదేటోడు కాదు.. అధికార స్వరాలు కాదు.. ధిక్కార స్వరాలు కావాలి. రాకేశ్‌రెడ్డి లాంటి విద్యావంతుడినే ఎన్నుకోవాలి' అని పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా బుధవారం నర్సంపేటలోని పద్మశాలి గార్డెన్‌లో, వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఉర్సుగుట్ట నాని గార్డెన్‌లో, పశ్చిమ నియోజకవర్గంలోని హంటర్ రోడ్డు సీఎస్‌ఆర్ గార్డెన్స్‌లో మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, నన్నపునేని నరేందర్, దాస్యం వినయ్‌భాస్కర్ అధ్యక్షతన జరిగిన వరంగల్-ఖమ్మం- నల్లగొండ పట్టభద్రుల ఎన్నికల సమావేశాల్లో కేటీఆర్ మాట్లాడారు. గత ఎన్నికల సమయంలో రాష్ట్రంలో కేసీఆర్ హయాంలో చేసిన అభివృద్ధిని చెప్పుకోవడంలో విఫలమయ్యామని, ఇప్పుడు ఆ పరిస్థితి ఉండొద్దన్నారు. రైతుబిడ్డ, గోల్డ్‌మెడలిస్టు విద్యావంతుడైన బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపిద్దామా.. మహిళల మెడలో పుస్తెలతాడు లాక్కొని.. బూతు మాటలు మాట్లాడే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిద్దామా.. అనేది మీరే ఆలోచించుకోవాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో విద్యుత్ కోతలు మొదలయ్యాయని, రూ.2లక్షల రుణమాఫీ కాలేదని, రైతు బంధు రైతుల ఖాతాల్లోకి రాలేదని ఆరోపించారు. ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చారా.. బీఆర్‌ఎస్ ఎంపిక చేసిన ఉద్యోగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం నియామక పత్రాలు అందజేసి అధికారంలోకి రాగానే 35వేల ఉద్యోగాలు ఇచ్చామనటం సిగ్గుచేటన్నారు. వరంగల్‌లో 24 అంతస్తుల మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం పనులు ఎందుకు నిలిపారో మీరే అడగాలని, కొత్త పరిశ్రమలు తీసుకువచ్చే స్థాయి, ఉన్న కంపెనీలను కాపాడుకునే సత్తా కాంగ్రెస్ నాయకులకు లేదన్నారు. జిల్లాలో ఒక్కో పరిశ్రమ తరలిపోతున్నదని, ఐటీ కంపెనీ టెక్ మహీంద్ర మరికొద్ది రోజుల్లో పోనుందని చెప్పారు. ఆయా సమావేశాల్లో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, డాక్టర్ సంజయ్, సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు వొడితెల సతీశ్, చల్లా ధర్మారెడ్డి, తాటికొండ రాజయ్య, బాల్క సుమన్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, జెడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్, సునీతారావు, నాయకులు వాసుదేవరెడ్డి, రవీందర్‌సింగ్, రామకృష్ణారావు, వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు సిద్ధం రాజు, మరుపల్లి రవి, సోమిశెట్టి ప్రవీణ్, వేల్పుగొండ సువర్ణ, దిడ్డి కుమారస్వామి, పల్లం పద్మ, నాయకులు బస్వరాజు శ్రీమాన్, రమేష్‌బాబు, జనార్దన్‌గౌడ్, రజనీ కాంత్, పట్టభద్రులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇప్పుడంటే ఏం లాభం
బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రసంగించడానికి లేవగానే కార్యకర్తలు సీఎం సీఎం అంటూ నినాదాలు చేశారు. దీంతో కేటీఆర్ కల్పించుకుని ఎన్నికల్లో ఓడగొట్టి ఇప్పుడు సీఎం సీఎం అంటే ఏమి లాభం. వరంగల్ వెస్ట్, వరంగల్ ఈస్ట్‌లోనూ ఓడగొట్టారంటూ చలోక్తి విసిరారు.

టీ20 మ్యాచ్‌లను ఆపేసి ఎన్నికలపై దృష్టిపెట్టండి


బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నిజమైన టీ 20 మ్యాచ్ ఈ నెల 27న ఉందన్నారు. టీ 20 మ్యాచ్‌లు, సీరియల్ చూడడం మానేసి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీ నాయకులు, కార్యకర్తలు దృష్టి సారించాలన్నారు.

అప్పటి ఎమ్మెల్యేను పిలిస్తే సస్పెండ్ చేసిన బీజేపీ..


బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి మాట్లాడుతూ తాను బీజేపీలో ఉండగా ఎదుటి పక్షాలను ప్రత్యర్థులుగా మాత్రమే చూశానని, శత్రువులుగా చూడలేదన్నారు. శివరాత్రి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యేగా దాస్యం వినయ్‌భాస్కర్‌ను పిలిస్తే పార్టీ తనను సస్పెండ్ చేసిందన్నారు. మండలి ఎన్నికల్లో ఓరుగల్లు బిడ్డనైన తనను ఆశీర్వదించాలని కోరారు.


హాజరైన పట్టభద్రులు

మానవ మనుగడకు ఆధారం జీవవైవిధ్యం
కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

హన్మకొండ చౌరస్తా: 'జీవ వైవిధ్యమే మానవ మనుగడకు ఆధారం. ఈ వైవిధ్యాన్ని కాపాడుకోవడం సామాజిక బాధ్యత' అని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం హనుమకొండ పబ్లిక్‌గార్డెన్‌లోని నేరెళ్ల వేణు మాధవ్ కళాప్రాంగణంలో 'జీవైవిధ్యం-పరిరక్షణ' అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. అనంతరం నిర్వాహకులతో కలిసి మొక్కలు నాటారు. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలు, పండ్లు, సిరిధాన్యాల ప్రదర్శన, విక్రయ మేళా స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మెజిషియన్ జయాకర్ స్నేక్ అవగాహన షో ఆకట్టుకుంది. పర్యావరణ పరిరక్షణ ఐక్యవేదిక అధ్యక్షుడు పురుషోత్తం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దుశ్చర్ల సత్యనారాయణ, నాగభూషణం, సుధాకర్, సుభాష్, మున్సిపల్ అడిషనల్ కమిషనర్ అనిసుర్ రషీద్, లక్ష్మారెడ్డి, పి.వేణు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

క్లుప్తంగా

పంటల బీమాతో రైతులకు మేలు


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సంధ్యారాణి

కాశిబుగ్గ: పంటల బీమా పథకాన్ని రైతులు వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. శివనగర్ సాయి కన్వె న్షన్ హాల్‌లో పంటల బీమా అమలుకు మార్గద ర్శకతలపై బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లా లోని వ్యవసాయ, ఉద్యాన, సీపీఓ తదితర అధికారులకు, ప్రోగ్రెసివ్ ఫార్మర్లకు ఓరింటేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంధ్యారాణి మాట్లా డుతూ.. పంటల బీమా పథకంతో రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఎన్ఎఫ్ఎస్ఎం డీడీఏ మాధవి, ఎన్ఎఫ్ఎస్ఎం ఏడీఏ పద్మజ పంటల బీమాపై అవగాహన కల్పించారు. అంతకుముందు జిల్లా వ్యవసాయ అధికారి ఉషాదయాళ్ పంటల బీమా పథకం ముఖ్య ఉద్దేశం వివరించారు.

నేడు ఎడ్‌సెట్..

- హాజరుకానున్న 2,376 మంది అభ్యర్థులు

విద్యారణ్యపురి: 2024–2025 విద్యా సంవత్స రానికి సంబంధించి రాష్ట్రంలో బీఈడీ కోర్సుల్లో ప్రవేశాలకు గురువారం ఎడ్‌సెట్–2024 పరీక్ష నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లా కేంద్రం వరంగల్, హనుమకొండలో ఐ దు, నర్సంపేటలో ఒక పరీక్ష కేంద్రం ఏర్పాటు చేశారు. చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ, తాళ్లప ద్మావతి ఇంజనీరింగ్ కళాశాల, నోబెల్ టెక్నా లజీ సొల్యూషన్స్, వశిష్ట టెక్నాలజీ, మోక్షిత కంప్యూటర్స్, నర్సంపేటలో బాలాజీ ఇన్‌స్టి ట్యూట్ ఆఫ్‌టెక్నాలజీ అండ్ సైన్సెస్ సంస్థల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎడ్‌సెట్ కన్వీనర్ మృణాళిని బుధవారం తెలిపారు. ఆయా పరీక్షకేంద్రాల్లో రెండు సెషన్లలో ఆన్‌లైన్ (కంప్యూటర్ బేస్డ్)విధానంలోనే ప్రవేశపరీక్ష ఉంటుంది. ఈనెల 23న మొదటి సెషన్ ఉ దయం 10 నుంచి మధ్యాహ్నం 12గంటల వర కు, రెండో సెషన్ మధ్యాహ్నం 2 నుంచి సా యంత్రం 4గంటల వరకు నిర్వహిస్తారు. రెం డు సెషన్లు కలిపి మొత్తం 2,376 మంది అభ్య ర్థులు పరీక్షరాయబోతున్నారని తెలిపారు.

చికిత్స పొందుతున్న విద్యార్థి మృతి


ఈశ్వర్‌కార్తీక్(ఫైల్)

గీసుకొండ: ఇటీవల విడుదలైన ఈసెట్ ఫలితాల్లో మార్కులు తక్కువ వచ్చాయని మనస్తాపం చెందిన ఓ విద్యార్థి.. ఆత్మ హత్యకు యత్నించి చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ జాన్‌పాకకు చెందిన కొమ్మ రాజుల ఈశ్వర్‌కార్తీక్ (19)కు ఈసెట్ ఫలితాల్లో మార్కులు తక్కువ వచ్చాయి. దీనిపై మనస్తాపం చెందిన ఈశ్వర్‌కార్తీక్.. ఈ నెల 9న రాత్రి గొర్రెకుంట శివారులో పురుగుల మందు తాగాడు. గమనించి కుటుంబీకులు వరంగల్ ఎంజీఎం తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ బుధ వారం మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుడి తండ్రి భిక్షపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు గీసుకొండ సీఐ పవన్‌కుమార్ తెలిపారు.

పైస ముడితేనే పని!

రైతులను వేధిస్తున్న లైన్‌మెన్

- రైతులు, వినియోగదారులను ముప్పు తిప్పలు పెడుతున్న విద్యుత్ అధికారి
- టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ, సీజీఆర్ఎఫ్ చైర్మన్‌కు బాధితుల ఫిర్యాదు



హన్మకొండ: ఆ లైన్‌మెన్ తీరే వేరు.. ప్రతి పనికి రేట్ ఫిక్స్ చేసి వసూలు చేయడం ఆయన నైజం. డబ్బు లు ఇస్తే సాధ్యం కాని పని చేసి పెడుతాడు. ఇవ్వక పోతే ఎంతటి సులువైనా పని అయినా పక్కన పడే స్తాడు. డబ్బులు ఇస్తే నిబంధనలు అడ్డొచ్చినా, ఓవర్ లోడ్ ఉన్నా, బావి లేకున్నా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ మంజూరు చేసే ఘనుడు.. ఒకే బావికి రెండు విద్యుత్ సబ్‌స్టేషన్ల నుంచి సర్వీస్‌లు మంజూరు చేసిన గొప్ప ఉద్యోగి. ఆయన లంచాల బాగోతంపై విసిగి వేసారిన రైతులు.. చివరికి టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీకి ఫిర్యాదు చేశారు. డీడీలు చెల్లించినా విద్యుత్ కనెక్షన్ మంజూరు చేయకపోవ డంపై విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్) చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు.

రైతులను ముప్పు తిప్పులు పెడుతూ..

వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ దుగ్గొండి సెక్షన్ పరిధిలోని లక్ష్మీపురం కేంద్రంగా పని చేస్తున్న ఆ లైన్‌మెన్ తీరుపై రైతులు మండిపడుతున్నారు. ఈ లైన్‌మెన్ తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ ముప్పు తిప్పలు పెడుతున్నాడని దుగ్గొండి మండ లం లక్ష్మీపురం, కేశవాపురం, బంధంపల్లి, వెంక టాపురం, రేబెల్లి, దేశాయిపల్లి, శంభయ్యపల్లి, గుడి మహేశ్వరానికి చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏడీ, ఏఈలను కాదని అంతా తానే నడిపిస్తాడని రైతులు తెలిపారు. కొత్త ట్రాన్స్ ఫార్మర్లు వేసినా, కాలిన ట్రాన్స్‌ఫార్మర్ మార్చినా, వ్యవసాయ బావులకు విద్యుత్ కనెక్షన్, గృహాలకు విద్యుత్ కనెక్షన్ మంజూరు కావాలంటే మామూళ్లు చెల్లించాల్సిందేనని ఎన్పీడీసీఎల్ సీఎండీకి చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. సదరు లైన్‌మెన్‌పై ఇన్ని ఆరోపణలున్నా సెక్షన్ ఏఈ, సబ్ డివిజన్ ఏడీ, డివిజన్‌కు చెందిన డీఈ ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడంలో ఉన్న ఆంతర్యమేమిటని రైతు లు ప్రశ్నిస్తున్నారు. వీరికి ఏమైనా పర్సంటేజీలు ముడుతున్నాయా అనే సందేహాన్ని రైతులు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఇప్పటికైనా ఎన్పీడీసీఎల్ సీఎం డీ స్పందించి సదరు లైన్‌మెన్‌పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

లైన్‌మెన్ అవకతవకలు

సదరు లైన్‌మెన్ అక్రమాలు, అవకతవకలను రైతులు.. సీఎండీకి వివరించారు. వెంక టపురం శివారులోని ఓ వ్యవసాయ బావికి ఎస్ఎస్ 14/ 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా రేకంపల్లి సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా జరుగుతుంది. ఈ లైన్‌మెన్ డబ్బులు తీసు కుని ఇదే బావికి ఇప్పుడు కొత్తగా మరో రైతు పేరుపై దుగ్గొండి సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా జరిగేలా కనెక్షన్ ఇవ్వడానికి సిద్ధమ య్యాడు. ఇది టీజీ ఎన్పీడీసీఎల్ నిబంధన లకు పూర్తి విరుద్ధం.

- లక్ష్మీపురంలో వ్యవసాయ బావికి విద్యుత్ కనెక్షన్ కోసం డీడీ చెల్లిస్తే.. ఈ డీడీతో చెరు వులకు విద్యుత్ లైన్ వేస్తుంటే రైతులు అడ్డు కుని నాటిన స్తంభాలు తీయించారు. ఇక్కడి డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్‌పై ఓవ ర్ లోడ్ ఉన్నా పట్టించుకోకుండా కొత్తగా లైన్ వేస్తుంటే రైతులు అడ్డుకుని నర్సంపేట డీఈకి ఫిర్యాదు చేశారు.
- దేశాయిపల్లి ఎస్ఎస్–01/16 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌పై ఇప్పటికే 5 హెచ్‌పీ సర్వీస్‌లు నాలుగు ఉండగా మరో రెండు కొత్త సర్వీస్‌లు మంజూరు చేయించి మోటార్లు నడిపిస్తున్నాడు. దీంతో ట్రాన్స్ ఫార్మర్‌పై ఓవర్ లోడ్ పెరిగి ఫ్యూజ్‌లు పోవడంతోపాటు మోటార్లు కాలుతు న్నాయి.
- రేబల్లే శివారులో విద్యుత్ కనెక్షన్ కోసం 2022 జనవరి 6న కత్తి జంపయ్య వ్యవ సాయ సర్వీస్ కోసం డీడీ చెల్లిస్తే అకారణం గా రిజెక్టు చేశాడు. ఇదే డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్‌పై 2024 జనవరి 1న సిరిబొమ్మల భాస్కర్ డీడీ చెల్లించి మామూళ్లు ఇవ్వగానే సర్వీస్ మంజూరు చేశారు. దీనిపై తాను డీడీ చెల్లించినా వ్యవ సాయ సర్వీస్ మంజూరు చేయకపోవడం పై ఎన్పీడీసీఎల్ సీజీఆర్ఎఫ్ చైర్మన్‌కు బాధితుడు ఫిర్యాదు చేశాడు.

ఆపన్న హస్తం అందించరూ!

- ఇటీవల తండ్రిని కోల్పోయిన చిన్నారులు
- ముగ్గురు పిల్లలను సాకలేకపోతున్న నిరుపేద తల్లి
- ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు


సాయం కోసం దీనంగా ఎదురుచూస్తున్న చిన్నారులు


మహేష్ (ఫైల్)



మరిపెడ రూరల్: రెక్కా డితే గాని డొక్కాడని కుటుంబం. పైగా ముగ్గురు పిల్లలు. దీంతో రోజు కూలీకి వెళ్తేనే పూట గడిచేది. లేదంటే కుటుం బ మొత్తం పస్తులే. ఇం తటి దుర్భర జీవనం గడుపుతూ ఎలాగోలా తమ పిల్లలను పోషించు కుంటున్న ఆ దంపతులపై దేవుడు కక్షగట్టాడు. భార్యభర్తలకు అనారోగ్య సమస్య సృష్టించాడు. ఫలితంగా కూలీకి వెళ్లడం కష్టంగా మారింది. దీంతో పూడగడవం కష్టంగా మారడంతో దంప తుల మధ్య కలహాలు ప్రారంభమయ్యాయి. ఈ గొడవలకు మనస్తాపం చెందిన ఇంటిపెద్ద ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. దీంతో పిల్లల భారం తల్లిమీద పడింది. ఎలాంటి ఆధారం లేకపోవ డంతో పిల్లలను ఎలా సాకాలో తెలియక కన్నీరు మున్నీవుతోంది. ప్రభుత్వం, దాతల చేయూత కోసం ఆ నిరుపేద తల్లి వెయ్యి కండ్లతో ఎదురు చూస్తోంది. వివరాల్లోకి వెళ్తే.. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఉల్లెపల్లి గ్రామానికి చెందిన గుండె మహేష్, అనిత దంపతులు. వీరికి ముగ్గురు పిల్లలు వెంకటేష్, సంతోష్, యష్మిత ఉన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం. కూలీ చేసి పిల్ల లను సాకుతున్నారు. ఈ క్రమంలో అనారోగ్యం కార ణంగా దంపతులకు కూలీకి వెళ్లడం ఇబ్బందిగా మారిం ది. దీంతో ఇంట్లో ఆర్థిక పరిస్థితులు, కుటుంబ కల హాలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో మన స్తాపానికి గురైన మహేష్ ఈ నెల 14వ తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. భర్త దహన సంస్కారాలకు అనిత చేతిలో చిల్లిగవ్వలేని పరిస్థితి. ఈ క్రమంలో గ్రామస్తులు సాకారంతో అనిత తన భర్త దహన సంస్కా రాలు పూర్తి చేసింది. ప్రస్తుతం ముగ్గురి పిల్లల భారమంతా ఓ పక్క అనారోగ్యం, మరో పక్క నిరుపేదరాలైన తల్లి అనితపై పడింది. ముగ్గురి పిల్లలను సాకలేక అనేక పాట్లు పడుతోంది. ముగ్గురి పిల్లలతో పస్తులు ఉండాల్సిన దుస్థితి నెలకొంది. దీనిపై ప్రభుత్వం, దాతలు స్పందిం చి ఆదుకోవాలని గ్రామస్తులు, బంధువులు కోరుతున్నారు.

దాతలు 9849904462 నంబర్లకు ఫోన్ పే, లేదా గూగుల్ పే ద్వారా సాయం చేయాలని వారు వేడుకుంటున్నారు.

డేంజర్ జోన్ సమస్యల పరిష్కారానికి కృషి

- రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు


మాట్లాడుతున్న శ్రీధర్‌బాబు

మల్హర్: మండంలోని ఓపెన్‌కాస్ట్‌కు 500 మీటర్ల పరిధిలోని డేంజర్ జోన్ సమస్యలను పరిష్కరిస్తా మని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మండలంలోని కొయ్యూరు నాగులమ్మ ఆలయంలో మంత్రి శ్రీధర్‌బాబు బుధవారం ప్రత్యేక పూజలు చేసి, మొక్కలు చెల్లించుకున్నారు. శ్రీధర్‌బాబు అధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచినందుకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య.. నాగులమ్మ ఆలయంలో 116 కొబ్బరికాయలు కొట్టి మొక్కలు చెల్లించుకున్నాడు. అలాగే, పెద్దతాడిచర్ల బొడ్రాయి ప్రతిష్ఠించి సంవ త్సరం గడిచిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్య క్రమంలో శ్రీధర్‌బాబు పాల్గొని పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లా డారు. దేవతల ఆశీర్వాదంతో అందరూ సంతోషం గా ఉండాలని ఆకాంక్షించారు. డేంజర్ జోన్‌లో ల్యాండ్ ఆక్వేషన్ పనుల సమస్యల పరిష్కారానికి ప్రణాళికంగా ముందుకు సాగుతామన్నారు. దీనిపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని పేర్కొన్నారు. తాడిచర్ల ఎంపీడీఓ కార్యాలయం నుంచి తాడిచర్ల మానేరు ఖమ్మంపల్లి వంతెన వరకు రోడ్డు వెడల్పు తోపాటు సెంట్రల్ లైటింగ్‌లు ఏర్పాటు చేసి, మోడల్ గ్రామంగా తీర్చిద్దితామని తెలిపారు. చదువుకున్న యువతకు స్వయం ఉపాధి కల్పించ డంలో పెద్దపేట వేస్తామని, అవకాశం ఉన్న చోట యువతకు ఉపాధి కల్పిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, చంద్రయ్య, చంద్రయ్య, రాజమ్మ, ప్రకాష్‌రావు, తిరుపతిరావు, రాజు, ప్రభాకర్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో అధికారం బీజేపీదే

- పార్టీ రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్


మాట్లాడుతున్న లక్ష్మణ్

జనగామ: తెలంగాణలో మళ్లీ అసెంబ్లీ ఎన్నికలు వస్తే బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ అన్నారు. వరం గల్, నల్లగొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్‌లో బుధవారం రాత్రి పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి అధ్యక్షతన జరిగిన సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. ప్రచా ర సభల్లో గాడిద గుడ్డు చూపిస్తూ.. మాట్లాడే మా టలకు ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని పరోక్షంగా సీఎం రేవంత్‌రెడ్డిపై వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ చెప్పిన ఆరు గ్యారంటీల అడ్రస్ లేదని, పూటకో మాట చెబుతూ సీఎం కాల యాపన చేస్తున్నారని విమర్శించారు. పదేళ్లు తెలం గాణను అన్ని విధాలా దోచుకుని మోసం చేసిన వ్యక్తి కేసీఆర్ అన్నారు. దేశంలో ప్రధాని మోదీతో సరితూగే నేత ఎవరూ లేరని, మచ్చలేని నాయకుడి గా ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నాడని పేర్కొ న్నారు. త్వరలోనే పీఓకేను స్వాధీనం చేసుకోబోతు న్నామని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ తెలంగాణలో 10 నుంచి 12 సీట్లు గెలవబోతున్న దని చెప్పారు. మేధావులు ఆలోచన చేసి పట్టభ ద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బీజేపీ తరఫున పోటీలో ఉన్న గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అయిపోతున్న దని, ఆ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓటువేస్తే వృథా అయిపోతుందని చెప్పారు. కార్యక్రమంలో కామా రెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, నాయకులు కేవీఎల్ఎన్.రెడ్డి, మ హంకాళి హరిచంద్రగుప్తా, రమేష్ శివరాజ్, విద్యా సాగర్‌రెడ్డి, తోకల ఉమారాణి, శ్రీనివాస్, సము ద్రాల సందీప్, వారణాసి పవన్ శర్మ, అనిల్‌గౌడ్, అడ్వకేట్స్ సుధీర్ రంజన్ చక్రధర్ పాల్గొన్నారు.

కేయూ ఇన్‌చార్జ్ వీసీని కలిసిన 'అకుట్'


కరుణకు మొక్క అందజేస్తున్న అకుట్ బాధ్యులు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ ఇన్‌చార్జ్ వీసీగా బాధ్యతలు స్వీకరించిన వాకాటి కరుణను కేయూ అధ్యాపకుల సంఘం(అకుట్) అధ్యక్షుడు తౌటం శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ మామిడాల ఇస్తారి బుధవారం హైదరాబాద్‌లో కలిశారు. ఈమే రకు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భం గా వారు మాట్లాడుతూ.. వాకాటి కరుణ కేయూ లోని సమస్యల గురించి అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు బాధ్యతలు నిర్వర్తించిన వీసీ హయాంలో అనేక సమస్యలు తలెత్తాయని, యూనివర్సిటీ భూములు అన్యాక్రాంతమయ్యా యని వివరించామన్నారు. యూనివర్సిటీ చట్టానికి విరుద్ధంగా రిటైర్డ్ ప్రొఫెసర్‌ను రిజిస్ట్రార్‌గా నియ మించుకుని మాజీ వీసీ అవినీతికి పాల్పడ్డారని కరు ణ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. వీసీ లాడ్జ్ నుంచి పలు ఫైళ్లు మాయమయ్యాయని కరుణకు వివరించామన్నారు. కాగా, యూనివర్సిటీలో సమ స్యలను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరిస్తామని వాకాటి కరుణ బుదులిచ్చారని తెలిపారు. వాకాటి కరుణను కలిసివారిలో అకుట్ ఉపాధ్యక్షురాలు బ్రహ్మేశ్వరీ, జాయింట్ సెక్రటరీ డాక్టర్ కిశోర్‌కుమా ర్, కార్యవర్గసభ్యులు డాక్టర్ రమేష్, డాక్టర్ సుద ర్శన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని వేధిస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్‌పై కేసు

చౌటుప్పల్: విద్యార్థులను వేధిస్తున్న అసిస్టెంట్ ప్రొ ఫెసర్‌పై పోలీసులు కేసు నమోదు చేశా రు. చౌటు ప్పల్ సీఐ అశోక్‌రెడ్డి కథనం ప్రకారం.. వరంగల్ జిల్లా మామునూరుకు చెందిన కర్నాటకు అనిల్‌కు మార్(39) యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేటలోని నేతాజీ ఫార్మసీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా 2012 నుంచి విధులు నిర్వహిస్తున్నాడు. అదే కళాశాలకు చెందిన బీఫార్మసీ ఫస్టియర్‌కు చెందిన ఓ విద్యార్థినికి 2023లో మెసేజ్ చేశాడు. దానికి ఆ విద్యార్థిని స్పం దించలేదు. అయినా ఈ నెల 19నుంచి 21వ తేదీ వరకు అసభ్య పదజాలంతో సెల్‌ఫోన్‌లో మెసేజ్‌లు పంపించాడు. దీంతో విద్యార్థి బుధవారం రాత్రి పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించింది. కేసు నమోదు చే సుకున్న సీఐ అశోక్‌రెడ్డి విచారణ ప్రారంభించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

బీజేపీకి ఓటు అడిగే హక్కు లేదు

- టీపీసీసీ ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ కన్వీనర్ దిలీప్‌కుమార్


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ దిలీప్‌కుమార్

హన్మకొండ చౌరస్తా: ఏడాదికి రెండు కోట్ల ఉద్యో గాలు ఇస్తానని విస్మరించిన బీజేపీకి ఓటు అడిగే హక్కు లేదని టీపీసీసీ ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ కన్వీనర్, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్‌కుమార్ అన్నారు. హనుమకొండలోని కాంగ్రె స్ పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తే, రాష్ట్రంలో బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కనీవినీ ఎరుగని రీతిలో అవినీతికి పాల్పడిందన్నారు. కేసీఆర్ తన కుటుంబీకులకు ఉద్యోగాలు ఇచ్చాడే తప్పితే నిరుద్యోగ యువతను పట్టించుకోలేద న్నారు. కేటీఆర్.. పేపర్ లీక్ అంశాన్ని చిన్నదిగా చూపే ప్రయత్నం చేశాడని, సిట్ దర్యాప్తులో 101 మందిని అరెస్ట్ చేయడం పెద్ద విషయమే అన్నారు. ప్రజాగొంతుక మల్లన్నకు గ్రాడ్యుయేట్లు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. టీపీ సీసీ అధికార ప్రతినిధి కత్తి వెంకటస్వామి మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన అనతికాలం లోనే 27వేల ఉద్యోగాలు ఇచ్చి, మరో రెండు లక్షల ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ ప్రకటించింద న్నారు. సమావేశంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్య క్షుడు పల్లకొండ సతీష్, బొనగాని యాదగిరి గౌడ్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట, వరంగల్ మీదుగా వెళ్లే పలు రైళ్ల రద్దు

- రైల్వే రోలింగ్ బ్లాక్‌తో మే 27 నుంచి జూన్ 30 వరకు..

కాజీపేట రూరల్ : సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో వివిధ సెక్షన్లలో మే 27 నుంచి చేపట్టనున్న రోలింగ్ బ్లాక్ ప్రోగ్రాం బ్లాక్స్‌తో కాజీపేట, వరంగల్ రైల్వే స్టేషన్ల మీదుగా ప్రయా ణించే పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారులు బుధ వారం తెలిపారు.

రద్దయిన రైళ్లు ఇవే..

మే 27 నుంచి జూన్ 30వ తేదీ వరకు భద్రచలంరోడ్–విజ యవాడ (07278) ప్యాసింజర్, విజయవాడ–భద్రాచలంరో డ్ (07979) ప్యాసింజర్, సికింద్రాబాద్–వరంగల్ (07462) పుష్‌పుల్, వరంగల్–హైదరాబాద్ (07463) పుష్‌పుల్, కాజీపేట–బల్లార్షా (17036) ఎక్స్‌ప్రెస్, సిర్పూర్–కరీంనగర్ (07766) ప్యాసింజర్, కరీంనగర్–బీడీహెచ్ఎస్ (07893) ప్యాసింజర్, మే 27 నుంచి జూలై 1వ తేదీ వరకు బల్లార్షా –కాజీపేట (17036) ఎక్స్‌ప్రెస్, బీడీహెచ్ఎస్–కరీంనగర్ (07803) ప్యాసింజర్, కరీంనగర్–సిర్పూర్ (07765) ప్యాసింజర్‌లను రద్దు చేసినట్లు తెలిపారు.

ఆసిఫాబాద్, రేచ్నీ స్టేషన్‌లో హాల్టింగ్ ఎత్తివేత

కాజీపేట–బల్లార్షా స్టేషన్ల మధ్య గల ఆసిఫాబాద్, రేచ్నీ రైల్వే స్టేషన్లలో పలు రైళ్లకు తాత్కాలికంగా హాల్టింగ్‌ను తొలగించి నట్లు రైల్వే అధికారులు తెలిపారు. జూన్ 1 నుంచి 30వ తేదీ వరకు అప్‌రూట్‌లో కాజీపేట–సిర్పూర్ (17003) రామగిరి ప్యాసింజర్, కరీంనగర్–సిర్పూర్ (07765), హైదరాబాద్–సిర్పూర్‌కాగజ్‌నగర్ (17011) ఇంటర్‌సిటీ, భద్రాచలంరోడ్ –సిర్పూర్ (17033) సింగరేణి ప్యాసింజర్, సికింద్రాబాద్–సిర్పూర్‌కాగజ్‌నగర్ (17233) భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్‌లకు హాల్టింగ్‌ను తాత్కాలికంగా తొలగించినట్లు అధికారులు తెలిపారు.

డౌన్ రూట్‌లో కూడా..

ఆసిఫాబాద్, రేచ్నీ రైల్వే స్టేషన్‌లో రైల్వే బ్లాక్స్‌తో సిర్పూర్ కాగజ్‌నగర్–సికింద్రాబాద్ (17234) భాగ్యనగర్, సిర్పూర్ –కరీంనగర్ (07766) ప్యాసింజర్, సిర్పూర్‌కాగజ్‌నగర్–సి కింద్రాబాద్ (17012) ఇంటర్‌సిటీ, సిర్పూర్–భద్రాచలం రోడ్ (17034) సింగరేణి, బల్లార్షా–కాజీపేట (17004) రామగిరి ఎక్స్‌ప్రెస్‌లకు జూన్ 1 నుంచి 30వ తేదీ వరకు హాల్టింగ్‌ను తొలగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

కాజీపేట టౌన్ స్టేషన్‌లో కూడా..

రైల్వే బ్లాక్స్ వర్క్స్‌తో ఫాతిమానగర్ బ్రిడ్జి కింద గల కాజీపేట టౌన్ రైల్వే స్టేషన్‌లో భద్రాచలంరోడ్–బల్లార్షా (17033) సింగరేణి, సిర్పూర్–భద్రాచలంరోడ్ (17034) సింగరేణి ప్యాసింజర్ రైళ్లకు జూన్ 1 నుంచి 30వ తేదీ వరకు హాల్టింగ్ తొలగిస్తున్నట్లు తెలిపారు.

రేపు విత్తన మేళా..

హన్మకొండ : వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో ఈ నెల 24న విత్తన మేళా నిర్వ హిస్తున్నట్లు వ్యవసాయ పరిశోధన స్థానం సహ పరిశోధన సంచాలకుడు ఉమారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మేళాకు దూర ప్రాం తాల నుంచి రాని వారి కోసం ట్రాన్స్‌పోర్టు ద్వారా విత్తనాలు సర ఫరా చేస్తామన్నారు. దీనికి గాను రైతులు రూ.50 అదనంగా చెల్లించాలన్నారు. రైతు లు ఖాతా నంబర్ 020610011306400, ఖాతా పేరు రివాల్వింగ్ ఫండ్, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ యూబీఐఎన్0802069, యూనియన్ బ్యాంక్ ఖాతాలో నిర్ణీత ధర చెల్లించి విత్తనాలు పొందొచ్చని తెలిపారు. వివరాలకు 9989625223, 9949317565, 9970402856 నంబర్‌లో సంప్ర దించాలని కోరారు.

వరి విత్తనాల వివరాలు (ప్యాకింగ్ కిలోల్లో, ధర రూ.లలో)

పంట రకం	పంట కాలం	రకం	ప్యాకింగ్ సైజ్	ధర
డబ్ల్యూజీఎల్–1119	115–120	సన్న రకం	20	960
డబ్ల్యూజీఎల్–1487	130–135	సన్న రకం	20	960
డబ్ల్యూజీఎల్–44 (సిద్ధి)	140–145	సన్న రకం	20	960
డబ్ల్యూజీఎల్–915	130–135	దొడ్డు రకం	25	1100
డబ్ల్యూజీఎల్–1246	120–125	సన్న రకం	20	960
డబ్ల్యూజీఎల్–962	120–125	సన్న రకం	20	960

టీచర్ల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలి

- టీపీయూఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్


మాట్లాడుతున్న సురేష్

విద్యారణ్యపురి: ఉపాధ్యాయులకు టెట్‌తో సంబంధం లేకుండా బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలని తెలం గాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్) రాష్ట్ర ప్ర ధాన కార్యదర్శి నవాతు సురేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం హనుమకొండలో నిర్వహించిన ఉమ్మడి వరం గల్ జిల్లా స్థాయి సంఘం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పెండింగ్ బిల్లులు విడుదల చేసిసి 13 జిల్లాలకు సంబంధించిన స్పౌజ్‌బదిలీలను చేప ట్టాలన్నారు. అలాగే, ఉపాధ్యాయుల ఇతర సమస్యలు పరి ష్కరించాలన్నారు. అనంతరం తెలంగాణ ప్రాంత గోసేవా ప్రముఖ్, ఆర్ఎస్ఎస్ ప్రచారఖ్ ఎన్ వెంకటనివాస్ మాట్లాడుతూ విద్యార్థులను జాతీయవాదులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. టీపీయూఎస్ రాష్ట్ర కార్యదర్శి గడప నవీన్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బత్తిని వీరస్వామిగౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకటరమణ, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, ములుగు జిల్లా అధ్యక్షుడు పద్మాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

75 క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత

- ముగ్గురి అరెస్ట్, లారీ స్వాధీనం


నల్లబెల్లం లారీతోపాటు ముగ్గురి అరెస్ట్ చూపుతున్న పోలీసులు

కురవి: రూ.6.75 లక్షల విలువైన 75 క్వింటాళ్ల నల్ల బెల్లం, 7.5 క్వింటాళ్ల పటికను మంగళవారం పట్టు కుని ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి లారీని స్వాధీనం చేసుకున్నామని కురవి ఎస్సై బి.గోపి బుధవారం తెలిపారు. సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ చంద్ర మౌళి, కురవి పోలీసులు, సిబ్బందితో కురవి పీఎస్ పరిధిలో తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు. ఈ క్రమంలో మరిపెడ నుంచి కురవి వైపునకు ఏపీ 36ఎక్స్ 4536 నంబర్‌గల లారీ అతివేగంగా అను మానాస్పదంగా వస్తోందన్నారు. దీంతో లారీని ఆపి తనిఖీ చేయగా నల్లబెల్లం 150 బస్తాలు (75 క్వింటాళ్లు), 15 బస్తాల(7.5 క్వింటాళ్ల) పటిక లభ్యం కాగా స్వాధీనం చేసుకుని ఐదుగురిపై కేసు నమోదు చేశామన్నారు. ముగ్గురు వ్యక్తులు కురవి శివారు రేకుల తండా జీపీకి చెందిన గుగులోత్ అశోక్, బలపాల శివారు లింగ్యా తండా జీపీకి చెం దిన మాలోత్ వెంకటేష్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా గోదావరిఖనికి చెందిన లారీ డ్రైవర్‌ను అరెస్ట్ చేసి నట్లు తెలిపారు. చిత్తూరుకు చెందిన ఇద్దరు వ్యక్తు లు పరారీలో ఉన్నట్లు ఎస్సై గోపి తెలిపారు. కాగా, నల్ల బెల్లం, పటికను పట్టుకున్న సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ చంద్రమౌళి, కురవి ఎస్సై బి.గోపి, సిబ్బంది కె.బాలు, కె.రామకృష్ణ, వి.దిలీప్‌నాయక్‌ను ఎస్పీ అభినందించారు.